ఎస్‌అండ్‌పీసీ ఆఫీస్ వద్ద హరితహారం

మొక్కలు నాటుతున్న శ్రీరాంపూర్ జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

శ్రీరాంపూర్, జనవరి 23 : శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ వద్దగల సెక్యూరిటీ ఆఫీస్(ఎస్ అండ్‌పీసీ) వద్ద హరితహారం కార్యక్రమం నిర్వహించి ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ మొక్కలు నాటారు. నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఎస్‌ఆండీపీసీ ఆఫీస్ ఆవరణ సుందరీకరణ పనులు చేపట్టడం సంతోషకరమన్నారు. పరేడ్ గ్రౌండ్‌ను తలపించేలా ముఖద్వారం ఏర్పాటు చేశారన్నారు. ఎస్‌అండ్‌పీసీలు సేవలు అభినందనీయన్నారు. అనంతరం సీనియర్ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్యను జీఎం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, డీవైజీఎం అరవింద రావు, సూపరింటెండెంట్ శంకరయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాదిగలకు ఇచ్చిన మాట తప్పిన సీఎం

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ

కాసిపేట, జనవరి 23 : రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి లేకుండా ఉద్యోగాలు భర్తీ చేసి మాదిలకు అన్యాయం చేశాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సోమగూడెం(కే) గ్రామంలో కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగ తండ్రి కల్వల లక్మయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మందకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత దాని అమలు కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం లేదని, కానీ మాల స్వార్థపరులు కల్పిస్తున్న అడ్డంకుల వల్ల మాదిగ బిడ్డలు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రేవంత్ రెడ్డి మీద మాలల ఒత్తిడి ఉన్నప్పటికీ మాదిగాలకు ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ అమల్లోకి తీసుకురావడానికి చిత్తశుద్ధితో నడుస్తారని ఆశిస్తున్నామన్నారు. మాలలకు కొమ్ము కాసి ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన రాజకీయ మూల్యం చెల్లించక తప్పదన్నారు. వివేక వెంకట్ స్వామి కుటుంబాన్ని రాజకీయంగా అడ్రస్ లేకుండా చేయడం తప్పదని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అలాగే జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడం కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న వేల గొంతులు.. లక్షల డప్పులు కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తాం

● కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 23: ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు తోడ్పాటు అందిస్తామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.25.04 కోట్ల రుణాల చెక్కును మంచిర్యాల, ఆదిలాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్లు మురళీ మనోహర్ రావు, ప్రభుదాస్, డీఆర్డీవో దత్తారావుతో కలిసి జిల్లా మహిళా సమాఖ్యకు అందజేశారు. 7 రోజులుగా సెర్ప్ సిబ్బంది, వీఏవోలు, సీసీలు, ఏపీఎంలు అహర్నిశలు కృషి చేసి బ్యాంకు లింకేజీ ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమన్నారు. సుమారుగా రూ.22 కోట్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు రుణాలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పోర్తేటి శ్రీదేవి ఈ నెల 26న ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం మహిళా సంఘాలకే కాకుండా జిల్లాకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీపీఎం రామకృష్ణ, డీఆర్‌పీలు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, సంబంధిత అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

● సింగరేణి విద్యా సంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్

విద్యార్థులను అభినందిస్తున్న సింగరేణి విద్యా సంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్

సీసీసీ నస్పూర్, జనవరి 23: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని సింగరేణి విద్యా సంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్(డీఎల్ఐపీజీఎం)లో సీసీసీ నస్పూర్ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు 32 క్రీడా విభాగాల్లో పాల్గొనగా 18 విభాగాల్లో మొదటి, ద్వితీయ స్థానాల్లో విజయం సాధించారు. విద్యార్థులకు గుండా శ్రీనివాస్‌తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అభినందించి బహుమతులు అందించారు. అనంతరం కళాశాలలోని బాలికల వసతి గృహంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. గుండా శ్రీనివాస్ సతీమణి శ్రీదేవి, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్కే-6 గనిపై అవగాహన సదస్సు

శ్రీరాంపూర్, జనవరి 23 : శ్రీరాంపూర్ ఆర్కే 6గనిపై గురువారం రోడ్డు భద్రతా వారోత్సవాల అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, గని మేనేజర్ తిరుపతి పాల్గొని ట్రాఫిక్ రూల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ వాడకం తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గని సేఫ్టీ ఆఫీసర్ కాదాసరి శ్రీనివాస్, అదనపు మేనేజర్ కొమురయ్య, సర్వే ఆఫీసర్ ఎస్‌పీ వర్మ, సీనియర్ పీవో సురేందర్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సంఘం సదానందం, ఏరియా కార్యదర్శి కారుకూరి నగేశ్, చంద్రమౌళి, సంపత్, క్రాంతి పాల్గొన్నారు.

గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

కాసిపేట, జనవరి 23 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 1 ఇంక్లైన్ గనిలో గైర్హాజరు 65 మంది ఉద్యోగులకు గని మేనేజర్ భూశంకరయ్య ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. అండర్ గ్రౌండ్ ఉద్యోగులు 16 కన్న తక్కువ మస్టర్లు, సర్ఫేస్ ఉద్యోగులు 20 మస్టర్లు కన్న తక్కువ డ్యూటీలు చేసిన ఉద్యోగులకు మొదటి షిఫ్ట్ వారికి క్యాంటీన్ హాల్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ జీషాన్, సేఫ్టీ ఆఫీసర్ నిఖిల్ అయ్యర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, గని పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 23: డీవైఎఫ్ఐ క్యాలెండర్‌ను జిల్లా షెడ్యూల్డ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్ సంఘం నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. యువజనులు, విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న డీవైఎఫ్ఐని అభినందించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, వార్డెన్లు జాడి తిరుపతి, ప్రసాద్, కృష్ణ, మండాల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

రెబ్బెన, జనవరి 23: క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని పులికుంట, తక్కలపల్లి, రోళ్లపహాడ్ గ్రామాల పరిధిలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కబడ్డీ పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ గాజుల రవీందర్, మాజీ సర్పంచ్‌లు కొవ్వూరి శ్రీనివాస్, ముంజం రవీందర్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, నాయకులు దాసరి మల్లయ్య, సత్తయ్యతో పాటు పలువురు ఉన్నారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం

వేమనపల్లి,జనవరి 23 : మండలంలోని ముల్కలపేట గ్రామంలోని ఎస్టీ కాలనీ, బీసీ కాలనీలో నీటి వసతి కోసం బోర్లను ఏర్పాటు చేయడానికి పనులను గురువారం మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీఆర్ ఆలీ, మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్నలు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.